




# ధాతల సహకారం మరువలేనిది

**- సర్పంచ్ గర్దాస్ విక్రమ్**

**ఇంద్రపాలనగరం, జనవరి 24(వార్త వేదిక సూర్య):** మండల ప్రాధమిక పాఠశాల (గడీలబడి )లోవిద్యార్థులు ప్రైవేట్ పాఠశాల లకు దీటుగా ఉండాలనే సర్పంచ్ గర్దాస్ విక్రమ్ గారి కోరిక మేరకు ధాతలు సింగణబోయిన యశోద గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు సింగణబోయిన కరుణాకర్ యాదవ్ గారు 35 మంది విద్యార్థులకు టై, బెల్ట్, షూస్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్లజయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ లు, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ గారు,సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత

**వలిగొండ, జనవరి 24(వార్త వేదిక సూర్య):** వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన సూరారం రాములు అనారోగ్యంతో ఇటీవల మరణించగా పేద కుటుంబానికి చెందిన వారు అని గ్రామస్తులు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి



కి సమాచారం తెలుపగా వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో సమకూర్చిన 5000 రూపాయలను శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, సాయి, పోలేపాక శంకర్ ,పోలేపాక సాయిలు, గోపాల్, లింగస్వామి, జనగం నాగేష్ ,సూరారం మధు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గోపరాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**వలిగొండ, జనవరి 24(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సలిగంజి మణెమ్మ



మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలే పిల్లలకు అక్షరాలు నేర్పే తొలి బడి అని, ఇక్కడ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని అన్నారు. ప్రభుత్వం అందించే బలవర్ధకమైన ఆహారం పిల్లల శారీరక ఎదుగుదలకు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రేవతి, ఆయా దేవేంద్ర ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల లబ్ధికోసమే చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణి

**బి.గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**

**మోత్కూరు, జనవరి 24(వార్త వేదిక సూర్య):** చేనేత కార్మికులదరికి రాష్ట్రవ్యాప్తంగా రుణవిముక్తి చేస్తామని దాదాపు 18 నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి, ఏడాదిన్నర కాలయాపన చేసిన ప్రభుత్వం నేడు. ఎన్నికల లబ్ధికోసం కేవలం మున్సిపాలిటీ పరిధిలోని చేనేత రుణమాఫీ కార్మికులకు వర్తింప చేయడం అన్యాయమని, ఇచ్చిన హామీమేరకు చేనేత కార్మికు లందరికీ వర్తింప చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రాష్ట్రంలోని చేనేత



కార్మికులందరికి రుణ విముక్తి చేస్తామని చెప్పడమే కాకుండా 33 కోట్లు రూపాయలు విడుదల చేస్తామని ఏడాదిన్నర దాటిన నేటికీ రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా కేవలం మున్సిపల్ పరిధిలో ఉన్న చేనేత కార్మికులకు పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చేనేత రుణమాఫీ కాకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంకటనర్సు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను చేనేత కార్మికులందరికి వెంటనే రుణమాఫి వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.






# పనకబండ గ్రామ పంచాయతీ కార్యాలయానికి గులాబీ పార్టీ రంగులు

**ధర్నాకు దిగిన కాంగ్రెస్ నాయకులు**

**మోత్కూరు, జనవరి 24(వార్త వేదిక సూర్య):** మండలంలోని పనకబండ గ్రామ పంచాయతీ కార్యాలయానికి బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన గులాబీ రంగులు శుక్రవారం రాత్రికి రాత్రే వేయించడంతో శనివారం గ్రామంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఆ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ లోతుకుంట రేణుకబిబి భర్త అనిల్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని ప్రభుత్వ ఆస్తిపై పార్టీ రంగులు వేయించారని ఆరోపించారు. పంచాయతీ కార్యాలయం ప్రజలందరి సొత్తునని , ఒక పార్టీకి అనుకూలంగా రంగులు వేయడం ప్రజాస్వామ్యానికి అవమానమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకారానికి ముందే రంగులు తెచ్చి ఉంచారని, పార్టీకి సంబంధించిన రంగులు వేయకూడదని వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పలుమార్లు చెప్పినప్పటికీ అధికారులకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా రాత్రి వేళల్లో పనులు పూర్తి చేశారని అన్నారు. సర్పంచ్ కుటుంబం అధికారాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేయడం ఎంతవరకు న్యాయసమ్మతీమో స్పష్టం చేయాలని, ప్రజల డబ్బుతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని పార్టీ కార్యాలయం మార్చే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని వారు ప్రకటించారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి, ఎవరైతే అనుమతి లేకుండా రాజకీయ రంగులు వేయించారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల అధికారులు ఈ ఘటనపై ఇప్పటికే పంచాయతీ కార్యదర్శి నివేదిక కోరినట్లు తెలుస్తోంది. వెంటనే ఆ రంగులు మార్పిస్తామని,ఇలాంటి ఘటనలు పునావృత కాకుండా చూసుకుంటామని ఎంపీడీవో బాలాజీ వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూదగాని పాండు, మాజీ ఉప సర్పంచ్ సోమేష్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బత్తిని ధర్మయ్య, వార్డు సభ్యులు బట్టు మత్స్యగిరి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని శేఖర్,ఓర్సు శ్రీను, బుషిపాక భూపాల్ , లోతుకుంట నాగార్జున, వడ్డేపల్లి పరుశరాములు, వల్లందాసు వంశీ, వల్లందాసు కాశీ, వల్లందాసు భాష, వల్లందాసు స్వామి, ఎం.డి జానీ తదితరులు పాల్గొన్నారు.

**కేఎల్‌హెచ్ యూనివర్సిటీ, అజీజ్‌నగర్ క్యాంపస్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో**

# ఘనంగా ఎడ్యుటైన్‌మెంట్ - సింపోజియా ఈవెంట్

**మొయినాబాద్ మున్సిపాలిటీ, జనవరి 24(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్‌లోని కేఎల్‌హెచ్ యూనివర్సిటీ, అజీజ్‌నగర్ క్యాంపస్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో,శనివారం 24 జనవరి 2026న "ఎడ్యుటైన్‌మెంట్–సింపోజియా ఈవెంట్" ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఐఏఎస్ అధికారి శ్రీ



ఎన్. ముక్తేశ్వర రావు ఐఏఎస్ హాజరై, విద్యార్థులను ఉద్దేశించి సాంకేతిక విద్య ప్రాధాన్యత, యువత పాత్ర, సమకాలీన పరిపాలనా సవాళ్లపై ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ఈసీఈ విభాగాధిపతి డా. అనిల్ కుమార్ బుడాటి సమర్థవంతంగా నిర్వహించగా, విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సింపోజియా విద్యార్థులకు అకడమిక్ జ్ఞానంతో పాటు




ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్‌ను అందించిందని పేర్కొన్నారు. కేఎల్‌హెచ్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డా. రామకృష్ణ ఆకెళ్ల ఈ కార్యక్రమానికి పూర్తి మద్దతు అందిస్తూ, ఇటువంటి టెక్నికల్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

ఈ ఎడ్యుటైన్‌మెంట్ సింపోజియాలో కోడ్ డీబగ్గింగ్, డ్రోన్



రేసింగ్, టెక్ టాంబోలా, పేపర్ ప్రెజెంటేషన్, బ్లైండ్ కోడింగ్ వంటి సాంకేతిక కార్యక్రమాలతో పాటు స్టాండ్–అప్ కామెడీ, ఈ–స్పోర్ట్స్, బ్యాండ్ ప్రదర్శనలు వంటి వినోద కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఈసీఈ విభాగంలోని అధ్యాపకులు మరియు విద్యార్థి వాలంటీర్లు కీలక పాత్ర పోషించారు. వారి సమన్వయం, కృషి, నిబద్ధత వల్ల ఈ సింపోజియా సజావుగా విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అన్ని విభాగాల విద్యార్థు లకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిషలు కృషి

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, జనవరి 24(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శనివారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఇక్కత్ హ్యాండ్లుమ్ క్లస్టర్ లో చేనేత కార్మికులకు పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని 20 మంది చేనేత కార్మికులకు 14 లక్షల చేనేత రుణమాఫీ సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. గత ప్రభుత్వంలో చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి పదేళ్లలో ఎక్కడ రుణమాఫీ చేయలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత కార్మిక రంగం అతిపెద్దధని ,ఈ చేనేత కార్మిక రంగంలో రోజు,రోజుకు మగ్గం నేస్తానే కార్మికుల జీవన ప్రయాణం సాగుతుందని, ఆ చేనేత రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ క్లస్టర్ పరిధిలో మరో నలుగురికి చేనేత రుణమాఫీ కాలేదని, ఆ రుణమాఫీ ఎందుకు కాలేదో ఆ వివరాలు పూర్తిగా తెలుసుకొని వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చేనేత అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు న ఎమ్మెల్యే ఆదేశించారు. చేనేత రుణమాఫీకి రాష్ట్రవ్యాప్తంగా 49 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయిస్తే అందులో యాదాద్రి జిల్లాకు 19 కోట్లు రుణమాఫీ జరిగిందని చెప్పారు. స్థానికులు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్ ను వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. మోత్కూరు మున్సిపాలిటీకి గతంలో 165 ఏళ్లు మంజూరు కాగా త్వరలో మరో 165 ఇల్లు మంజూరు చేయిస్తానని ప్రకటించారు. మోత్కూరుకు ఇటీవల మంజూరైన 15 కోట్ల రూపాయలలో ఈ కాలనీ పరిధిలో ఉన్న డ్రైవర్ కాలనీ సి.సి. రోడ్లను వేయిస్తానని తెలిపారు. ఆత్మకూరు (ఎం ) మండలంలోని రహీంఖాన్ పేట




సొసైటీకి స్థలం ఉన్నప్పటికీ అక్కడ భవనం నిర్మించాలంటే 3.75 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని ఆ సొసైటీ మాజీ అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ దృష్టికి తీసుకురాగా త్వరలో ఆ భవన నిర్మాణానికి కలెక్టర్ చే నిధులు మంజూరు చేయిస్తానని చేనేత కార్మికులకు భరోసా కల్పించారు. అనంతరం చేనేత అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా చేనేత కార్మికులకు జీవిత బీమా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. చేనేత కార్మికులు 59 సంవత్సరాలకే జీవిత బీమా ఉండేదని, ప్రస్తుతం నేత కార్మికులు తన వృత్తిని ఎంతవరకు చేసుకుంటే వయసుతో సంబంధం లేకుండా జీవిత బీమా రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు కల్పిస్తుందని తెలిపారు. ఈ జీవిత బీమ అవకాశాన్ని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి. జ్యోతి, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు జల్ది రాములు, మాజీ అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ, మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు పోచం బిక్షపతి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచం జగన్నాథం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, స్థానిక నాయకులు కూరపాటి రాములు వేముల నర్సయ్య,, పోచం కన్నయ్య, గుండు ప్రసాద్, జల్ది సోమయ్య, వంగరి రాములు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్లు బందెల రవి, ఫాలోజు శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ డిమాండ్**

**మోత్కూరు, జనవరి 24(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టు సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ డిమాండ్ చేశారు. శనివారం నాడు మోత్కూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ, అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం లేదన్నారు. జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించకపోవడం దారుణమన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నపుడు స్వరాష్ట్రం కోసం ఎన్నో ఆకాంక్షల మధ్య పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో



జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని షానూర్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీ.జేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి.కాజా పసియుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సూరారపు నరేష్ మండల అధ్యక్షులు సోమయాచారి తదితరులు పాల్గొన్నారు.

